# రాజీయే రాజమార్గం

## - జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగంచేసుకోవాలి...

## - బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి



**బాలానగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం %డ% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు,

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 20 డిసెంబర్ 2025
www.prajajyothinews.com




# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యతోపాటు

# క్రీడలకు పెద్దపీట

**- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-పాలమాకులలో బీసీ వెల్ఫేర్ బాలికల రాష్ట్రస్థాయి అండర్ 14, 17, - 19 క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేయడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ కళాశాలలో తెలంగాణ బీసీ వెల్ఫేర్ రాష్ట్రస్థాయి అండర్ 14, 17, 19 స్పోర్ట్స్ 2025- 26 పోటీలను శుక్రవారం పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తో కలిసి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టాస్ వేసి, వాలీబాల్ ఆడుతూ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఇటీవల ఉప్పల్ స్టేడియంలో స్వయంగా ఫుట్‌బాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహ పరచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు క్రీడలను

వివరాలు2లో..

# నల్సార్ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా జస్టిస్ బి.ఆర్. గవై నియామకం



శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని నల్సార్ విశ్వవిద్యాలయం, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ బి. ఆర్.గవైని, రాజ్యాంగ చట్టం,సామాజిక చేరికకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా నియమించింది.ఈ హోదాలో, జస్టిస్ గవై రాజ్యాంగ చట్టం,న్యాయ లభ్యత, సామాజిక చేరిక వంటి రంగాలలో పరిశోధన, బోధన, విద్యాపరమైన కార్యక్రమాలతో సహా ఈ చైర్ యొక్క కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తారు.ఈ చైర్ ఏర్పాటు,సమర్థవంతమైన పనితీరుకు సహాయపడటానికి, సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా యొక్క సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్,విద్యావేత్త అయిన డాక్టర్ అనురాగ్ భాస్కర్‌ను,నల్సార్ విశ్వవిద్యాలయంలో లా విజిటింగ్ అడ్జంక్ట్

# మోండా మార్కెట్‌లో ప్లాస్టిక్ దుకాణంలో అగ్ని ప్రమాదం

వివరాలు 7లో..



## మహిళ రైతుల ఆర్థిక సాధికారత కొరకు పెరటి కోళ్ల పెంపకం ఒక వరం

వివరాలు 3లో..



# ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుపొందిన కాలనీ కెపిహెచ్బి

## కెపిహెచ్బి కాలనీని మూడుముక్కలుగా విభజన చేయవద్దు

## గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేసిన కెపిహెచ్బి కాలనీ వాసులు



**కూకట్ పల్లి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరొందిన కేపిహెచ్బి కాలనీని విభజించి మూడు ముక్కలు చేయవద్దు అని కెపిహెచ్బి కాలనీ మొదటి రోడ్డు గాంధీ విగ్రహం దగ్గర కెపిహెచ్బి కాలనీ వాసులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. కెపిహెచ్బి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి నుంచి కల్వరి టెంపుల్ వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్ అని, బాలాజీ నగర్ డివిజన్ అని, వసంత నగర్ డివిజన్ అని మూడు ముక్కలుగా చేశారని, 46 సంవత్సర ముల క్రితం ఆవిర్భవించిన కేపీహెచ్బీ కాలనీ అస్తిత్వం కోల్పోతుందని అలా కాకుండా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 నుంచి జేఎన్టీయూ రోడ్డు వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్ -1 గా, జేఎన్టీయూ రోడ్డు నుంచి కల్వరి టెంపుల్ ముందు రోడ్డు వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్- 2 గా చేయాలని కాలనీవాసుల ందరూ ముక్తకంఠంతో కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, జె.ఎస్ నారాయణరావు, రాచకొండ భాస్కర్, ముప్పాళ్ళ సాంబశివరావు, గాలి బాలాజీ, శరత్ బాబు, షేక్ మహబూబ్, అకనంబట్టు కుమార్ రెడ్డి, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, అట్లూరి దీపక్ చౌదరి, ప్రసాద్, అంజి, గోవర్ధనాచారి, ఆర్కే చౌదరి, పట్లోళ్ల సాయినాథరెడ్డి, తులసి రెడ్డి, ఆర్ వి సత్యనారాయణ, మదన్, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, నంద్యాల రవి, నరసింహులు, శ్రీనివాస్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, గంధం కరుణాకర్ నాయుడు, కోక్కిలగడ్డ ఫణికుమార్, దొడ్డి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరై సంఘీభావాన్ని తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట

**- ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత**
**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**-పాలమాకులలో బీసీ వెల్ఫేర్ బాలికల రాష్ట్రస్థాయి అండర్ 14, 17, - 19 క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**








**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేయడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ కళాశాలలో తెలంగాణ బీసీ వెల్ఫేర్ రాష్ట్రస్థాయి అండర్ 14, 17, 19 స్పోర్ట్స్ 2025- 26 పోటీలను శుక్రవారం పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తో కలిసి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టాస్ వేసి, వాలీబాల్ ఆడుతూ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఇటీవల ఉప్పల్ స్టేడియంలో స్వయంగా ఫుట్‌బాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహ పరచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక విద్యార్థుల మెస్ చార్జీలను 40% పైగా పెంచడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యం అని పాటలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా మీలో క్రమశిక్షణను, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి అన్నారు. విద్యార్థి దశ నుండి తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు ఒకే తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తాము పడ్డ కష్టం మా పిల్లలు పడొద్దనే ఉద్దేశంతో మిమ్మల్ని చదివిస్తున్నారని, గుర్తుంచుకొని మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడాకారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, బీసీ వెల్ఫేర్ ఐఎఫ్ఎస్ సెక్రటరీ సైదులు, తిరుపతి, మదిలేటి, శ్యాం ప్రసాద్, పాలమాకుల ఉపసర్పంచ్ కుమార్,నాయకులు నీరటి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, ఫక్రుద్దీన్, సురేష్, మనోజ్, జుర్కి రమేష్, ఆంజనేయులు, రవి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్**
**- ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛభారత్**



**చేవెళ్ల డిసెంబర్ 19(ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. శుభ్రమైన ఇల్లు పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వచ్ఛమైన మన భారతదేశమని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశు భ్రతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. చిన్నప్పటి నుంచి మంచి అలవాట్లు నేర్పిస్తే జీవితాంతం పిల్లలు అదే బాటలో పయనిస్తారని తల్లిదండ్రులకు సూచించారు. దేశంలో ప్రతి ఇంట్లో పరిశుభ్రత పాటిద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం అని నినాదం ప్రతి ఒక్క విద్యార్థుల్లో యువకుల్లో ఉండాలన్నారు. అప్పుడే మన దేశం ప్రపంచంలో పరిశుభ్రమైన దేశంగా నిలుస్తుంది అన్నారు. ఇది అందరి బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో కూడా పరిశు భ్రంగా ఉంచితే రోగులు బాగుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక అనిల్, ప్రశాంత్, వివేకానంద, రంజిత్ అఖిల్, భరత్, అక్షిత, అక్షయ, అనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి...రాజీయే రాజమార్గం

**- బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి**



**బాలానగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం % డ% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## అవంతి నగర్ తోట లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ మోతీ నగర్ లోని అవంతి నగర్ తోట లో కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పనులు ఆలస్యమైన విష యాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తనను సంప్రదించాలని ప్రజలకు అందుబాటులో లోకి పూర్తి చేసి త్వరలోనే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్, డివిజన్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ, తన్నీరు తిరుపతి, సత్యం, ప్రెసిడెంట్లు, వెంకటేశ్వర్లు, జోసఫ్, కందోజర్, మాజిద్ ఖాన్, ఉదయ్ కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, దినేష్, అశ్విన్, శేఖర్, అశోక్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ సిఐ కి వినతి పత్రం గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మియాపూర్ చౌరస్తాలోని ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బొల్లారం/ బాచుపల్లి నుండి వచ్చే వాహనాలను కచ్చితంగా ఎడమ వైపు వెళ్లే విధంగా మళ్లించలని, దీనివల్ల ప్రజలు ట్రాఫిక్ సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని దీనికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మియాపూర్ ట్రాఫిక్ సిఐ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు బిజెపి సీనియర్ నాయకులు, గుండె గణేష్ ముదిరాజ్, రవి గౌడ్, ప్రభాకర్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ను జోన్ గా ఏర్పాటు చేయాలి

**- చార్మినార్ జోన్ లో కలపొద్దు**
**- శంషాబాద్ ను జోన్ గా ఏర్పాటుచేసి 5 డివిజన్స్ గా చేయాలని శంషాబాద్ లో జేఏసీ అఖిలపక్షం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**




**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ జోన్గా ప్రకటించి శంషాబాద్లో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం శంషాబాద్ జేఏసి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బస్టాండు వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ శంషాబాద్ జిహెచ్ఎంసిని చార్మినార్ జోన్లో కలపడం చాలా బాధాకరం అన్నారు. పేరు కాంచిన శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, నేషనల్ హైవే, బస్ స్టాప్ అన్ని సౌకర్యాలు కలిగిన శంషాబాద్ పాతబస్తీలో విలీనం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల శంషాబాద్ ప్రజలు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా శంషాబాద్ ను సపరేట్ జోన్ గా ఏర్పాటు చేయాలని కోరారు. డివిషన్ల విభజన అస్తవ్యస్తంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో 50వేల తక్కువ ఓట్లు ఉంటే అక్కడ మూడు కార్పొరేట్లు చేశారు, 60 వేల ఓట్లు కలిగిన శంషాబాద్ మున్సిపాలిటీ జిహెచఎంసిలో విలీనం చేసి కేవలం రెండు డివిజన్లు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. శంషాబాద్ లో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జేఏసీ అఖిలపక్షం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఐపీఎల్‌కు ఎంపికైన మమతకు ఘన సత్కారం

**- బోలారం మైదానాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన మమత విజయాన్ని ప్రశంసిస్తున్న కాంగ్రెస్ నాయకులు**



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 19. (ప్రజా జ్యోతి):** మహిళల ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఎంపికైన బోలారం, కాంటోన్మెంట్ వార్డు నంబర్%-%8కు చెందిన యువ క్రికెటర్ ఎం. మమతను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింహన్ కన్నన్, పీసీసీ కార్యదర్శి జి. అరవింద్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పాల్గొని మమతను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బోలారం మైదానాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన మమత ప్రయాణం హైదరాబాద్‌కు గర్వకారణమని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రతిభ సరైన అవకాశాలు లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలదని మమత నిరూపించిందని పేర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు రషీద్తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.వి. బాల్రాజ్, నాగేందర్, నరేందర్, సతీష్, జుపల్లి రాజ్, గాంధీ తదితరులు పాల్గొని మమతకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# భవన నిర్మాణ కార్మికులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలి

**- ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు టెస్టుల పేరుతో కార్మికుల వద్ద దోపిడి**
**-సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్**
**- కాటేదాన్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ - కార్మిక సంఘం జిల్లా సమావేశం**




**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ కార్మికులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యాలయం కాటేదాన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ హాజరై ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్నటువంటి వెల్ఫేర్ బోర్డు దాదాపు 36 సంవత్సరాల కాలం పైచిలుకు పోరాటాల అనంతరం ఎంతో మంది త్యాగాలతో వచ్చినటువంటి వెల్ఫేర్ బోర్డులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డాల దగ్గర కార్మికులకు కౌంటర్లు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకుండా, ఈ వెల్ఫేర్ బోర్డు అవగాహన కల్పించకుండా కోట్ల రూపాయల డబ్బును ప్రభుత్వము ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం, టెస్టుల పేరుతోటి సిఎస్సి హెల్త్ పేరుతో టెస్టులు చేస్తున్నారు. ఈ టెస్టులకు ప్రభుత్వం ఇప్పటికే 500 కోట్ల రూపాయలు ఆ సంస్థ ప్రభుత్వం వారు కేవలం టెస్టులు చేసి టెస్టులో వచ్చినటువంటి వ్యాధికి ఎలాంటి చికిత్సలు అందించకుండా ఆ డబ్బులు తీసుకుంటున్నారు. అలా కాకుండా స్వయంగా ప్రభుత్వ డాక్టర్ల తోటి ఈ టెస్టులు చేసి టెస్టులలో వచ్చినటువంటి సమస్యకు సర్జరీలో ఇతర ట్రీట్మెంట్ అందించాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డు వెంటనే భవన నిర్మాణ కార్మికులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రావు, అధ్యక్షులు చైతన్య, జిల్లా కమిటీ మహమ్మద్ లతీఫ్, పార్వతి, వెంకన్న, మల్లికార్జున్, చిన్నబ్బాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రైతుల ఆర్థిక సాధికారత కొరకు పెరటి కోళ్ల పెంపకం ఒక వరం

**-పివిఎన్ఆర్ పశు వైద్య కళాశాల పరిశోధన నిర్దేశకులు డాక్టర్ సిహెచ్ హరికృష్ణ**
**- రాజేంద్రనగర్ లోని పివిఎన్ఆర్ పశువైద్య కళాశాలలో రాజశ్రీ కోళ్ల పెంపకం పై మహిళా రైతులకు అవగాహన సదస్సు**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత మహిళ రైతుల ఆర్థిక సాధికారత కొరకు పెరటి కోళ్ల పెంపకం ఒక వరం లాంటి దని పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిశోధన నిర్దేశకులు డాక్టర్ సి.హెచ్. హరికృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పివి నరసింహారావు వెటర్నరీ కళాశాల కోళ్ల పరిశోధన కేంద్రంలో శుక్రవారం ఐకార్ (ఐసీఏఆర్) ఎస్.సి. సబ్ ప్లాన్ కింద, వై.ఎఫ్.ఏ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయంతో వనపర్తి జిల్లాకు చెందిన షెడ్యూలు కులాల మహిళ రైతులకు కోళ్ల పరిశోధన స్థానంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిశోధన నిర్దేశకులు డాక్టర్ సి.హెచ్. హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు 20 మంది మహిళా రైతులు పౌల్ట్రీ ఫారమ్ను సందర్శించి, కోళ్ల పెంపకంలోని ఆధునిక మెళకువలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకం పట్ల మహిళలు ఆసక్తి చూపాలన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ దైడ మాట్లాడుతూ.. పెరటి కోళ్ల రంగంలో ఉన్న నూతన వాణిజ్య అవకాశాల గురించి వివరించారు. ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ పవన్, డాక్టర్ రామకృష్ణ, వై.ఎఫ్.ఏ కె.వి.కె మదనపురం నిపుణులు డాక్టర్ భవాని మహిళా రైతులకు 'రాజశ్రీ' కోడి జాతి ప్రత్యేకతలను వివరించారు. ఇవి తక్కువ ఖర్చుతో పెరిగి, నాణ్యమైన గుడ్లు, మాంసాన్ని అందిస్తాయని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్ ముచ్చర్ల సుగుణ



**- గ్రామాలను అభివృద్ధిలో నిలపడమే లక్ష్యం కావాలి**
**- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**యాచారం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే గ్రామాలను అభివృద్ధి పథంలో మరింత పురోగమింపజేయాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. నూతనంగా గెలుపొందిన మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యల్ని గుర్తించాలన్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల్లో లబ్ది పొందని అర్హులైన వారందరూ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చేలా కృషి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్ని గుర్తించి తన దృష్టికి తేవాలని తద్వారా ఎప్పటికప్పుడు నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రజలతో భాగస్వాములై నిరంతరం పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరిస్తున్నారని ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టబెట్టారని అన్నారు. గెలుపొందిన పలువురు వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు లిక్కి నిర్మల, బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలం, పార్టీ అధ్యక్షులు కందుకూరి బాలరాజు ఇతర నాయకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# క్లిష్టమైన ఈఎన్టీ చికిత్సల కోసం కేర్ హాస్పిటల్స్ వైపు ప్రపంచ రోగుల చూపు



**హైదరాబాద్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో కూడా చికిత్సలు ఫలించని అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలతో బాధపడుతున్న రోగులు హైదరాబాద్ కేర్ హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్నారని కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కేర్ హాస్పిటల్స్‌లో ఆస్ట్రేలియా, అమెరికా నుంచి వచ్చిన ఇద్దరు అంతర్జాతీయ రోగులకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలకు కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి, చీఫ్ కన్సల్టెంట్ ఈఎన్టీ, ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ అయిన డాక్టర్ ఎన్.విష్ణు స్వరూప్ రెడ్డి, ఎంఎస్(ఈఎన్టీ), ఎఫ్ఆర్సిఎస్(ఎడిన్‌బర్గ్), ఎఫ్ఆర్సిఎస్(ఐర్లాండ్), డిఎల్ఓఆర్సీఎస్(ఇంగ్లాండ్) నేతృత్వంలో నిపుణుల వైద్య బృందం విజయవంతంగా చికిత్స అందించినట్లు చెప్పారు. ఈ కేసులు వైద్యుల శస్త్రచికిత్స నైపుణ్యాన్ని మాత్రమే కాదు, గతంలో విఫలమైనవి, అత్యంత ప్రమాదకరమైన ఈఎన్టీ సమస్యలను కూడా ఖచ్చితంగా చికిత్స చేసి, దీర్ఘకాలిక మంచి ఫలితాలు అందించగల భారతీయ వైద్య వ్యవస్థపై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని తెలిపారు.

# న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- డిజేలకు అనుమతి లేదు**

**-మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**- -శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్**




**శామీర్ పేట్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)** నూతన సంవత్సర వేడుకల్లో శామీర్ పేట్ పోలీసుస్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో డీజేలు, అధిక శబ్ధాలతో సౌండ్ బాక్సులు పెట్టరాదని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ పేర్కొన్నారు.డిసెంబర్ 31న జరుగనున్న న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా శుక్రవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రిసార్ట్స్, ఫార్మ్ హౌస్‌ల యజమానులు, మరియు మేనేజ్‌మెంట్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.న్యూ ఇయర్ వేడుకల సమయంలో ఎటువంటి డ్రగ్స్ వినియోగం గాని, అనుమతి లేని మద్యం అమ్మకం లేదా సరఫరా గాని, అధిక శబ్దంతో డీజే లేదా సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయరాదని స్పష్టంగా ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే తగిన అనుమతులు ముందుగా పొందడంతో పాటు, చట్టపరమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పలు సూచనలు చేశారు.వేడుకల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా, మహిళలు, యువత భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, సీసీ టీవీ కెమెరాలు సక్రమంగా పని చేసేలా, అగ్నిమాపక భద్రత చర్యలు పాటిస్తూ, పార్కింగ్ మరియు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ సంఘటనలు జరగకుండా అతిథులకు ముందస్తు అవగాహన కల్పించడం, మైనర్లకు మద్యం సరఫరా చేయకూడదని, అసభ్య ప్రవర్తనకు అవకాశం ఇవ్వకుండా పర్యవేక్షణ చేయాలని పలు జాగ్రత్త లు తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినట్లయితే సంబంధిత యజమానులు మరియు నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశం లో ఎస్సై లు శశివర్ధన్ రెడ్డి, కృష్ణా, పోలీసుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**- అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి**

**- అంతారం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన అయ్యప్ప స్వాములు**

**చేవెళ్ల డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**అంతారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని అంతరం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను అంతారం సన్నిధాన స్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్నిధానస్వాములు జుట్టు రామస్వామికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందుతూ సర్పంచ్ గా ఎన్నికైన జుట్టు రామస్వామి మాట్లాడుతూ..తమపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, జుట్టు సుధాకర్, ఏ రాజశేఖర్, సిహెచ్ రమేష్, సి స్నేహిత్, జి శేఖర్, ఎం నవీన్ గౌడ్, పి సాయి మణికంఠ, పాల్గొన్నారు.

## 21 న లయన్స్ క్లబ్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**- లయన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్**



**అమీర్ పేట్, డిసెంబర్19(ప్రజాజ్యోతి ) :** ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉదయం ఎస్సార్ నగర్ లోని బాపునగర్ బస్తీలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని లయన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్ తెలియజేసారు.ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభయ బంజారా డిస్ట్రిక్ట్ 320ఏ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ క్యాంప్ నిర్వహించబడుతుందని అన్నారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెటిక్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, డెంటల్, కండ్ల పరీక్షలు చేస్తారని డాక్టర్స్ అందుబాటులో ఉంటారని ఎన్నో ట్రస్టులు సమాజ సేవలో పాల్గొంటున్నాయని వాళ్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ హాజరవుతారన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జై వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం జైపూర్ కాలనీ బండ్లగూడ నాగోల్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు అమావాస్య పుణ్య దినం సందర్భంగా అన్ని దానాల్లో అన్నదానం ఉత్తమమైనది అనే సంకల్పంతో ప్రతి అమావాస్యకు అన్నదానం చేయాలనే ఆలోచనలో నాగోల్ చౌరస్తా వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ అమావాస్య రోజు అన్నదానం చేయడమంటే ఎంతో పుణ్యం కలుగుతుందని ఆ దేవదేవతలు ఆశీస్సులు అందరిపైనా ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పర్ల్ విలేజ్ లో నూతనంగా చేపట్టబోయే ఔట్ డోర్ ఓపెన్ జిమ్ పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం కాలనీ అసోసియేషన్ వారు బీటీ రోడ్డు గుంతలమయం అవ్వడంతో ఇబ్బందులకు గురవుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తగిన చర్యలు చేపట్టమని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని, కాలనీలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తెలుపమని అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పర్ల్ విలేజ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనురాధ, సింహచలం సత్యనారాయణ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ గోడకు ఢికొని యువకుడు మృతి



**శామీర్ పేట్, డిసెంబర్ 19,(ప్రజాజ్యోతి)** బైక్ పై వెళుతూ ప్రమాదవశాత్తు బైక్ రోడ్డు పక్కన ఉన్న గోడకు ఢికొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లో శుక్రవారం సాయంత్రం జరిగింది. జీనోమ్ వ్యాలీ ఇన్స్పెక్టర్ గురువయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం సాయంత్రం అలియాబాద్ గ్రామానికి చెందిన గడుసుకుంటి సంజీవ 30 సంవత్సరాలు, అలియాబాద్ నుండి లాల్ గడి మలక్ పేట మీదుగా తునికి బొల్లారం గ్రామానికి తన పల్సర్ బైక్ మీద వెళుతూ లాల్ గడి మలక్ పేట వద్ద ఉన్న నర్సరీ దగ్గర బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన గల నర్సరీ గోడకు డీకోంది. అయితే గడుసుకంటి సంజీవ తలకు బలమైన గాయాలు తగలడం తో అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి మృతదేహన్ని పంచనామా నిమిత్తం మేడ్చల్ గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించామని కేసు ధర్యాప్తు చేస్తున్నట్లు జినోమ్ వ్యాలీ సిఐ గురువయ్య గౌడ్ తెలిపారు.

## అన్నదానం మహా పుణ్యం

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆగమయ్య నగర్ కాలనీ యందు, ప్రలవి గార్డెన్స్ పక్కన కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రతీ అమావాస్యకు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ మరియు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, వారికి ఏ సహాయం కావాలన్న మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొరివి కృష్ణ స్వామి విగ్రహానికి ఘన నివాళులు

- హైదరాబాద్ కలెక్టర్ బోర్డ్ కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ
- అమావాస్య అన్నదానంలో భానుక మల్లికార్జున్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ తొలి మేయర్ స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి జెబిఎస్ వద్ద ఉన్న విగ్రహానికి శుక్రవారం బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ ద్వివేదిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రపతి శీతాకాల విడిది సందర్భంగా బొల్లారం రాష్ట్రపతి నిలయంలో బసకు సంబంధించిన అంశాలపై కొంతసేపు చర్చించుకున్నారు. అనంతరం కంటోన్మెంట్ ఆరో వార్డు పరిధిలోని భావన కాలనీలో అమావాస్యను పురస్కరించుకుని పవన్ క్యాటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రవాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇప్ప పవన్, ఇప్ప అశోక్‌తో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్సార్ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా జస్టిస్ బి.ఆర్. గవై నియామకం

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని నల్సార్ విశ్వవిద్యాలయం, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ బి. ఆర్.గవైని, రాజ్యాంగ చట్టం,సామాజిక చేరికకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా నియమించింది. ఈ హెూదాలో, జస్టిస్ గవై రాజ్యాంగ చట్టం,న్యాయ లభ్యత, సామాజిక చేరిక వంటి రంగాలలో పరిశోధన, బోధన, విద్యాపరమైన కార్యక్రమాలతో సహా ఈ చైర్ యొక్క కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తారు. ఈ చైర్ ఏర్పాటు,సమర్థవంతమైన పనితీరుకు సహాయపడటానికి,సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా యొక్క సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్,విద్యావేత్త అయిన డాక్టర్ అనురాగ్ భాస్కర్‌ను,నల్సార్ విశ్వవిద్యాలయంలో లా విజిటింగ్ అడ్జంక్ట్ ప్రొఫెసర్‌గా,చైర్ డైరెక్టర్‌గా విశ్వవిద్యాలయం నియమించింది. విశ్వవిద్యాలయం సీనియర్ అడ్వకేట్ కె. పరమేశ్వర్‌ను అడ్జంక్ట్ ప్రొఫెసర్‌గా కూడా నియమించింది,ఆయన ఈ చైర్ యొక్క విద్యా, పరిశోధన,ప్రజా సంబంధ కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉంటారు వాటికి దోహదపడతారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ చట్టం మరియు సామాజిక చేరిక చైర్ తెలంగాణ ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయబడింది. ఈ చైర్ యొక్క లక్ష్యాలకు అనుగుణంగా,పరిశోధకుల యొక్క ఒక ప్రత్యేక బృందాన్ని నియమించడం, ఇతివృత్త ఆధారిత పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించడం,విద్యా కార్యక్రమాలు, విధాన-ఆధారిత అధ్యయనాలు,ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను



చేపట్టడం వంటి చైర్ యొక్క కార్యకలాపాలను విశ్వవిద్యాలయం త్వరలో ప్రారంభిస్తుంది.

# గ్రామంలో అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

- కందుకూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- పెన్షన్లు రాని వృద్దులకు పెన్షన్లు ఇప్పిస్తా
- గ్రామ ప్రజలకు నిత్యం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేస్తా
- సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన
- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు



**మహేశ్వరం డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి)** కందుకూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ సరికొండ పాండు మాట్లాడుతూ కందుకూరుగ్రామంలో అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇవ్వడం జరుగుతుందని అలాగే పెన్షన్లు రాని వృద్ధులకు పెన్షన్లు ఇప్పిస్తా అని పాండు అన్నారు. కందుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని పాండు అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీ, రోడ్లు, డ్రైనేజ్,వాటర్ ప్రధాన సమస్యలు ఏమైనా ఉన్నా తక్షణమే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వ ఉన్నందున స్థానిక ఇంచార్జ్ కెఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయనతో మాట్లాడి కేఎల్ఆర్ సహకారంతో కందుకూరును అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న సమస్యలు కూడా వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. స్థానిక ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని కోరారు. మీడియా వారు కూడా ఏమన్నా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం చేస్తానని సర్పంచ్ పాండు అన్నారు. ఈనెల 22 ప్రమాణ స్వీకారం తర్వాత ప్రజా సమస్యలపై దృష్టి పెడతానని ఆయన అన్నారు. నాపై నమ్మకం ఉంచి ప్రజలు నన్ను గెలిపించినందుకు పేరు పేరు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ ముందస్తు భద్రతా చర్యలు: బాలానగర్‌లో చర్చల పెద్దలతో సీఐ సమావేశం

**బాలానగర్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**
రానున్న క్రైస్తవుల ప్రధాన పండుగ క్రిస్మస్ సందర్భంగా బాలానగర్ పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు సరిత రెడ్డి, వినోద్ కుమార్ నేతృత్వంలో డివిజన్ పరిధిలోని పలు చర్చిలను సందర్శించారు. ?ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు చర్చిల పెద్దలు, పాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెచ్ఐఎల్ క్రైస్ట్ చర్చ్, రాజు కాలనీ ఎలిమ్ ఎం.బి చర్చ్, నవజీవన్ నగర్ వధువు సంఘం చర్చ్, సాయి నగర్‌లోని బాప్టిస్ట్ చర్చ్, హెబ్రోన్ చర్చ్ సంఘ పెద్దలతో ఆయన మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. క్రిస్మస్ దినాన చర్చిల్లో నిర్వహించే కార్యక్రమాల వివరాలను సీఐ నర్సింహా రాజు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పండుగ వేళల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసుల తరపున పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు చర్చిలు రద్దీగా



ఉండే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు. అదనపు సిబ్బందిని నియమించి నిఘా పెంచుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఇల్లు ఫ్లాట్ కొనుగోలు కలా లేదా జూదమా?

**- ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లు, లోన్లు, దాగిన ఖర్చులపై అవగాహన కల్పించేందుకు హెచ్ ఆర్ సి ఎస్ ఇండియా ఉచిత వెబినార్**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** 21 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన, హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆర్ ఇ ఆర్ ఏ-సర్టిఫైడ్ సంస్థ హెచ్ ఆర్ సి ఎస్ ఇండియా ఆధ్వర్యంలో ఇల్లు కొనడం %-% కలా లేదా జూదమా? అనే అంశంపై ఉచిత ఆన్‌లైన్ వెబినార్ నిర్వహించబడుతోంది. ఈ వెబినార్ డిసెంబర్ 20, శనివారం సాయంత్రం 7:00 గంటలకు జరుగుతుంది.ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావచ్చని సంస్థ తెలియజేసింది.హైడ్రా కూల్చివేతల తర్వాత పెరిగిన భయం %-% కొనుగోలుదారుల్లో గందరగోళం.ఇటీవల హైడ్రా చేపట్టిన కూల్చివేతలు రియల్ ఎస్టేట్ రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి.ఇల్లు, ఫ్లాట్ లేదా భూమి ఎఫ్ పి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) లేదా సరస్సు బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా అనే విషయంలో అనేక మంది పౌరులకు స్పష్టత లేదు. దాంతో ఏ ఆస్తిని కొనాలి,ఏది నివారించాలి అనే విషయంలో కొనుగోలుదారులు అయోమయం లో ఉన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రజలు హైడ్రా అధికారులు,రియల్ ఎస్టేట్ నిపుణులు, ప్రభుత్వ శాఖల వద్ద స్పష్టత కోసం తిరుగుతున్నారు.ఈ అవగాహన లోటును పూడ్చేం దుకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా హైదరాబాద్,బెంగళూరు నగరాలపై దృష్టి సారిస్తూ, పారదర్శకమైన, నమ్మకమైన, పూర్తిగా ఉచిత సమాచారాన్ని అందించడమే ఈ వెబినార్ లక్ష్యమని హెచ్ ఆర్ సి ఎస్ ఇండియా వ్యవస్థాపకుడు %ఢ% సీఈఓ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లు, లోన్లు %-% నిజాలు బయటపెట్టనున్న నిపుణులు . ఈ వెబినార్‌లో నిపుణులు ఎఫ్టిఎల్, బఫర్ జోన్లు, బ్యాంక్ లోన్లు, దాగిన ఖర్చులు వంటి కీలక అంశాలను సులభంగా వివరించనున్నారు.హైడ్రా కూల్చి వేతల తర్వాత హైదరాబాద్ గృహ కొనుగోలుదారుల్లో ఒకే ప్రశ్న %-%మా ఇల్లు సురక్షితమేనా?బ్యాంక్ లోన్ ఇచ్చిందంటే ఆస్తి చట్టబద్ధమేనా? వెరిఫికేషన్ లేకుండా ఆస్తి కొనడం జూదమేనా? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వనున్నారు హెచ్ ఆర్ సి ఎస్ ఇండియా నిపుణులు.కలల ఇల్లు %-% కానీ జాగ్రత్త లేకపోతే ప్రమాదమే అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారతీయ కుటుంబాలకు ఇల్లు కొనడం ఒక పెద్ద కల.కానీ నేటి అనిశ్చిత రియల్ ఎస్టేట్ పరిస్థితుల్లో అది భారీ నష్టానికి దారితీసే జూదంగా మారే ప్రమాదం ఉంది. చట్టపరమైన సమస్యలు,స్పష్టత లేని అనుమతులు,లోన్ లోపాలు, దాగిన ఖర్చులు,ఇటీవలి కూల్చివేతలు కొనుగోలుదారుల్లో భయం పెంచుతున్నాయి.ఇల్లు కొనడం కలగానే ఉండాలి కానీ జూదంగా మారకూడదు. సరైన అవగాహన ఉంటే ఈ ప్రయాణం సంతోషంగా మారుతుంది.ఈ ఒక వెబినార్ సెషన్ వాళ్ళ మీకు లక్షల రూపాయలు ఆదా చేయగలుగుతారు వెరిఫైడ్ సమాచారంతో ఖరీదైన తప్పిదాలకు చెక్ పెట్టవచ్చును.ఈ వెబినార్‌లో హెచ్ ఆర్ సి ఎస్ ఇండియా నిపుణులు బ్యాంక్ వెరిఫైడ్ ఆస్తులను ఎలా గుర్తించాలి,కొనుగోలులో సాధారణంగా జరిగే పొరపాట్లను ఎలా నివారించాలి, ఆస్తి కొనుగోలు చట్టపరంగా,ఆర్థికంగా సురక్షితంగా ఉందో ఎలా నిర్ధారించుకోవాలోవివరించనున్నారు.అంతేకాకుండా, పాల్గొనేవారికి తమ షార్ట్‌లిస్ట్ చేసిన ఆస్తికి ఉచిత లీగల్ చెక్ మరియు ఖచ్చితమైన లోన్ ఎలిజిబిలిటీ మార్గదర్శనం కూడా అందించబడుతుంది.

# ఎస్ బి ఐ హోమ్ లోన్ మెగా ప్రాపర్టీ షో ప్రారంభం

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ ఎస్ బి ఐ హోమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో ను హైదరాబాద్ హైటెక్స్ హాల్ నెంబర్ 4 నందు శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాస శెట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు రవి కుమార్ వర్మ,సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ ఈ ప్రాపర్టీ షోలో 60 పైగా ప్రముఖ సంస్థలు పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఇప్పటివరకు హైదరాబాద్ సర్కిల్ ఆరుసార్లు ఇలాంటి ఎక్స్‌పోలను నిర్వహించిందని, ఈ నెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లోని హాల్ నెం.4లో ఎస్‌బిఐ హోమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో యొక్క 7వ ఎడిషన్‌తో సంప్రదాయంగా సాగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ సాధించాలనే లక్ష్యంతో క్రమంగా ముందుకు సాగుతోందని, తెలంగాణ రైజింగ్ 2047,విక్షిత్ భారత్ 2047 అనే దార్శనిక ఆశయాల కిందస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామిగా ఉన్నందుకు హైదరాబాద్ సర్కిల్ గత నెల నవంబర్ 30 నాటికి నాటికి 4 ట్రిలియన్ల వ్యాపారం




అనే స్మారక మైలురాయిని దాటిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 2.10 లక్షల గృహ రుణ కస్టమర్లతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరళీకృతమైన,వేగవంతమైన రుణ-మంజూరు వ్యవస్థలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.బిల్డర్లు,గృహ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన నిర్మాణాలను అందించడం,బిల్డర్ టై-అప్‌లు,కస్టమర్ల కోసం ఎండ్-టు-ఎండ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా డిజిటల్ ప్రాసెసింగ్,పీఎం ఏవై పథకం ద్వారా స్థిరమైన,సరసమైన గృహాలకు మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ మూడు రోజుల ప్రాపర్టీ షోలో 60 కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు.

# థీమ్ పైసా పైలం పై సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రచారంలో భాగంగా,ఈ వారం థీమ్ పైసా పైలం పై సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని సైబరాబాద్ కమిషనరేట్, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్టెక్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని పి. శివ ప్రసాద్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ జి. రమేష్ నాయుడు డిటెక్టివ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సైబర్ వారియర్ కె. సూర్య తేజ గౌడ్, హెచ్‌సి చంద్రశేఖర్ గార్ల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా,మూడవ వారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,వ్యాపార పెట్టుబడుల మోసాలు-స్టాక్స్ %ఢ% టాస్క్ ఆధారిత మోసాలు,లోన్ యాప్‌లు/లోన్ మోసాలు,బహుమతుల మోసాలు, ప్రకటనల మోసాలు మరియు రివార్డ్ పాయింట్ల మోసాలు వంటి అంశాలపై దృష్టి సారించడం జరిగింది.ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు మరియు సైబర్ నేరాల సంఘటనలను వెంటనే ఈ క్రింది వాటి ద్వారా నివేదించాలని కోరారు.సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930, అధికారిక పోర్టల్.

# అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న టీ.ఎన్ శ్రీనివాస్



**బోయిన్ పల్లి,డిసెంబర్19.(ప్రజాజ్యోతి):**అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గన్‌బజార్, రసూల్‌పుర వార్డు%-%2 పరిధిలోని శుక్రవారం ఉషా గోడౌన్స్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో, అలాగే వార్డు%-%6 పరిధిలోని కట్ట మైసమ్మ ఆలయంలో జాజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీ.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్నదానం మహా దానం అని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజం లో ఐక్యతను, మానవతా విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలను జాజుల కుటుంబ నిర్వాహకులు రవికుమార్, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, షంరెడ్డి, శ్రీనివాస్ యాదవ్ నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవళ్లపల్లి శ్రీనివాస్, దేవరాజ్, మహేష్, అశోక్, ఫర్దీన్తో పాటు వార్డు 6 నాయకులు జాజుల క్రాంతి, జాజుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు విద్యతో పాటు ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

**-జగ్గంగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాల గ్రౌండ్స్లో 3వ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీటు ప్రారంభించిన మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్**

**-క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని 900 మంది క్రీడాకారులు**



**శామీర్ పేట్, డిసెంబర్ 19,(ప్రజాజ్యోతి)** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను పాల్గొని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదిగి గొప్ప గుర్తింపును తెచ్చుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ పరిధిలో గల తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో గ్రౌండ్ లో ప్రిన్సిపల్ క్రిష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మరియు గ్రందాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలసి 3వ జిల్లా స్థాయి బాలిక స్పోర్ట్స్ మీట్, మూడురోజుల పాటు జరుగనున్న క్రీడాపోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారిణులను పరిచయం చేసుకుని మొదటి రోజు ఎంతో ఉత్సాహంగా బాలికా క్రీడాకారులను ప్రోత్సహిస్తు వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నర్సింలు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నేర్చుకుంటు, నిత్యం క్రీడల్లోనూ శ్రద్ధతో శిక్షణ పొం దుతు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరుగుతున్న క్రీడాపోటీల్లో పాల్గొని పతకాలను సాధించి రికార్డులను నెలకొల్పాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వంక్రీడాకారులను ఎంతగానో ప్రొత్సహిస్తుందని, క్రీడల పట్ల యువతకు అవసరమైన మౌలిక సదుపాయలను కల్పిస్తుందని గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. క్రీడల పట్ల ప్రభుత్వం ఇస్తున్న ప్రొత్సాహాన్ని యువకులు, క్రీడాకారులు వినియోగించుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆయన హితవు చెప్పారు.జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి (డిఎండబ్ల్యుఓ) కాంతమ్మ మాట్లాడుతూ క్రీడల పట్ల మైనార్టీ విద్యార్థులను ఎంతగానో ప్రొత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేశ్వర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మైనార్టీ గురుకుల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీలా, మూడుచింతలపల్లి మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలల పీడీలు, కోచ్లు, పీఈటీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్న మోదీ సర్కారు కాబర్దర్

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్.మండల కార్యదర్శి సుదర్శన్.**



**ధారూర్ డిసెంబర్ 19( ప్రజా జ్యోతి)** మండలం కేంద్రంలో సిపిఎం నాయకులు నిరసనా చేశారు.మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మహాత్మా గాంధీ పేరు మారుస్తూ వికసిత్ భారత్ రామ్ జి పేరుతో ఉపాధి హామీని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్న మోడీ విధానాలకు నిరసన మండల కార్యదర్శి సుదర్శన్ అధ్యక్షతన శుక్రవారం నాడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్పాల్గొని మాట్లాడుతూ... దేశంలో పేదల వ్యతిరేకి, కార్మికుల వ్యతిరేకి,నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక చట్టాలకే కాదు ఉపాధి హామీ పథకం కూలీలకు వ్యతిరేకంగా చట్టాన్ని మారుస్తూ ఆ చట్టంకి ఉన్న మహాత్ముల పేరు మారుస్తూ వికసిత్ గ్రామీణ రాంజీ పేరుతో ఈ పథకాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తూ ఉందని ఎన్ఆర్ఈజీఎస్ చట్టం 2005.నుండి దేశంలో అమలవుతుంది.నేడు బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల బతుకులపై మట్టి కొడుతున్న మతోన్మాద బీజేపీ ఖబర్దార్ అని హెచ్చరించారు.ఉపాధి హామీ చట్టానికి రాముడి పేరు పెట్టి పేదల పొట్ట కొట్టడం సరికాదు చట్ట పరిరక్షణకు ఐక్య పోరాటం చేద్దాం.కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీర్యం చేసే కుట్రలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు.మహాత్మా గాంధీ పేరుతో ఉన్న నారేగా పేరును విబిజి రాంజీగా మార్చడానికి తప్పు పడుతున్నాము అని ఇలా చేయడం అంటే గాంధీని అవమానపరచడమే దీనిని ఏదో విధిగా నిధులు ఎక్కువగా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు చేస్తామని అన్నారు.పేర్లు మారుస్తూ చట్టాని తూట్లు పొడుస్తూ తీసుకొచ్చిన ఈ చట్టాన్ని ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము అని ఎండాకాలం దేశంలో వ్యవసాయ పనులు లేనప్పుడు మూడు నెలలు తమ తమ పొలాలలో కాలువలు.రోడ్లు.కట్టలు.నేల చదును చేసుకునేందుకు పేదలకు ఈ పనులు చాలా ఉపయోగపడుతున్నాయని ఈ పని వల్ల కాస్త కోస్తూ కూలీలకు పని దొరుకుతుందని ఈ పని వల్ల పేదలకు మూడు నెలలు జీవనోపాధి దొరికే విధంగా ఉంది.కానీ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు వ్యతిరేకంగా రైతాంగానికి వ్యతిరేకంగా కష్టజీవులకు వ్యతిరేకంగా కర్షకులకు వ్యతిరేకంగా పెత్తందారులకు భూస్వాములకు కార్పొరేట్లకు అనుకూలంగా పరిపాలన కొనసాగిస్తా ఉంది.దేశంలో రాష్ట్రంలో గ్రామాల్లో ఉన్న పేదలంతా ఏకమై రైతు కార్మిక కర్షక వ్యతిరేక బిజెపి ప్రభుత్వంపై తిరగబడే%శీ%దుకు ప్రతి ఒక్కరు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు సిద్ధం కావాలని వికారాబాద్ జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, నవీన్ కుమార్ నాయకులు ఉలేందర్.నర్సింలు. అనసూయ.సత్తయ్య అనంతయ్య.తదితరులు పాల్గొన్నారు.

## ఆశతో కాదు ఆశయంతో పని చేయండి.

**- గెలిచిన సర్పంచులకు శుభాకాంక్షలు.**

**- సీనియర్ నాయకులు వడ్ల వెంకటేష్ చారి.**



**ధారూర్ డిసెంబర్19( ప్రజా జ్యోతి )** మండలంలో గెలుపొందిన సర్పంచులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాలలో అభివృద్ధి చేసి ప్రజల మన్ననాలు పొందాలని ఆశతో కాకుండా ఆశయంతో పని చేయాలని ఆయన కోరారు.ఆశయంతో పని చేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను పేద ప్రజలకు అందేలా చూడాలని పార్టీలు ఏవైనా ప్రజలకు మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవా లని పార్టీలు ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యం అనె నినాదంతో ముందుకు కొనసా గా లని ఆయన కోరారు. 22 న ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్ లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందిందని పనిలో ప్రజలు మెచ్చే విధంగా ఉండాలని అప్పుడే మనం చేసే ప్రతి పని విజయం దిశగా కొనసాగుతుందని ఆయన అన్నారు.

# మోండా మార్కెట్‌లో ప్లాస్టిక్ దుకాణంలో అగ్ని ప్రమాదం

**- అగ్ని ప్రమాద స్థలంలో మంటలను అదుపులోకి తీసుకువస్తున్న అగ్నిమాపక సిబ్బంది**

**- దట్టమైన పొగలతో భయాందోళనకు గురైన మార్కెట్ వ్యాపారులు**

**- అగ్ని ప్రమాదంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిన మోండా మార్కెట్ పరిసరాలు**






**బోయిన్ పల్లి, డిసెంబర్ 19.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లోని శ్రీరామ ఎంటర్ప్రైజెస్ ప్లాస్టిక్ దుకాణంలో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దుకాణంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు అలుము కోవడంతో పాటు మంటలు చెలరేగడంతో వ్యాపారులు, వినియోగదారులు భయాందోళనకు గురయ్యారు.దుకాణదారుడు దీపం పెట్టిన సమయంలో అకస్మాత్తుగా దీపం కింద పడి అక్కడ ఉన్న ప్లాస్టిక్ వస్తువులకు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం సంభవించినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. దుకాణంలో భారీగా ప్లాస్టిక్ సామగ్రి నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, ఘటన స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్లాస్టిక్ దుకాణం నుంచి పక్కనున్న ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినప్పటికీ, దుకాణానికి సంబంధించిన ప్లాస్టిక్ సామగ్రి దగ్ధమై కొంతమేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. అగ్ని ప్రమాదం కారణంగా మోండా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

# గాంధీ పేరును దేశప్రజల నుంచి వేరు చేసే కుట్ర

**- యూ పి ఏ హయాంలో ఉపాధి హామీ పథకం పక్కాగా అమలు**

**- సోనియా,రాహుల్ గార్లను వేధిస్తున్న మోడీ సర్కార్**

**- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 19,(ప్రజా జ్యోతి)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించటం చరిత్రను కాలరాయటమేనని మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డిప్రతిపక్షాలు, ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా చట్టసభ సభ్యుల హక్కులను కాలరాస్తూ బిల్లుకు ఆమోదం తెలపటం బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని కె ఎల్ ఆర్ అన్నారు.వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) పథకాన్ని బలవంతంగా దేశ ప్రజలు, ఉపాధి హామీ కూలీలపై రుద్దటమేనని కిచ్చెన్నగారు బీజేపీపై మండిపడ్డారు.జాతిపిత పేరును భారతీయుల మనసుల నుంచి వేరు చేసే కుట్రకు ఎన్ డి ఏ ప్రభుత్వం చేస్తుందని లక్ష్మారెడ్డి విమర్శించారు.గాంధీ కుటుంబంపై మోడీ కక్ష సాధింపు దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై బీజేపీ కేంద్ర సర్కార్, మోడీ కక్ష సాధింపునకు నేషనల్ హెరాల్డ్ కేసే నిదర్శనమని కిచ్చెన్నగారు మండిపడ్డారు.సోనియా గాంధీజీ, రాహుల్ గాంధీజీలపై ఈడీ వేసిన ఛార్జిషీట్ ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిందని న్యాయస్థానంలో సత్యమే గెలిచిందని లక్ష్మారెడ్డి అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ రాజ్యాంగ సంస్థలను పావులుగా కేంద్ర సర్కార్ వాడుకుంటుందని కె ఎల్ ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కందుకూరు మండల సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన మహేశ్వరం బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్




**మహేశ్వరం, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తమ వార్డు మెంబర్లతో కలిసి మండల అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుని నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ పాలకవర్గాన్ని శ్రీరాములు ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆశీస్సులతో అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని చిట్టచివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గానుగుపేట అంజమ్మ, ఆకులమైలారం సర్పంచ్ ఏ నరేష్, బేగంపేట్ సర్పంచ్ జాపాల పూజా హరిబాబు, దాసర్లపల్లి సర్పంచ్ టేకుమట్ల బాలరాజు, ఆకులమైలారం ఉప సర్పంచ్ అచ్చన్న సురేష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు.స్థానిక ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో మొత్తం 206 సర్పంచ్ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 137 స్థానాల్లో విజయం సాధించిందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, వికారాబాద్ జిల్లాల పరిధిలో నియోజకవర్గాల వారిగా అత్యధిక కాంగ్రెస్ పార్టీ సర్పంచులు పరిగి నియోజకవర్గంలోనే గెలుపొందినట్లు వివరించారు.ఈ ఎన్నికల ఫలితాల పట్ల ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలు సమస్యలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

# భార్యను హత్య చేసిన కేసులో ముగ్గురు అరెస్ట్

## -రిమాండ్ కు తరలించిన పట్టిన పోలీసులు







**తాండూరు డిసెంబర్ 19 ప్రజా జ్యోతి :-** భార్యను హత్య చేసి పరారైనా నేరస్థులను పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం జరిగిన హత్య కేసు నిందితులను అరెస్ట్ చేసినట్టు చెప్పారు. సాయి పూర్ కు చెందిన బొర్ర పరమేష్ అనే వ్యక్తి తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన కట్టెల చంద్రమ్మ రెండవ కూతురైన అనూష అలియాస్ కల్పన ను ప్రేమించి ఏడు నెలల క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా వివాహం అనంతరం కొన్ని రోజులు సంసార జీవితం బాగానే ఉన్నప్పటికీ మృతురాలు అనూష భర్త పరమేష్, అత్త మామలు బొర్ర మొగులప్ప, బొర్ర లాలమ్మ ముగ్గురు కలిసి కోడలు అనూష(కల్పన)ను అదనపు కట్నం తేవాలని వేధించడం మొదలుపెట్టారని వివరించారు. సోమవారం నాడు అనూష(కల్పన) ఉదయం అన్నం వండటంతో మృతురాలి భర్త అయినా పరమేష్ నిన్న రాత్రి వండిన అన్నం ఉండగా మళ్లీ ఎందుకు వండినావు అని భార్యతో గొడవ పెట్టుకుని భార్యను చేతులతో కొట్టి కాళ్లతో తన్నినట్లు విచారణలో తేలిందన్నారు. చేతులతో కొట్టి కాళ్లతో తన్నడంతో అనూష శరీర భాగాలపై తీవ్రమైన గాయాలయ్యాయని సీఐ వివరించారు. ఇది గమనించిన మృతురాలి మామ బొర్ర మొగులప్ప కోడలు అనూష ను తీసుకొని ఆమె పుట్టింటి వద్ద సాయిపూర్ లోని ఆమె తల్లి వద్ద విడిచిపెట్టి వెళ్ళాడని చెప్పారు. కూతురు శరీర భాగాలపైన గాయాలను గమనించి మృతురాలి తల్లి కట్టెల చంద్రమ్మ చికిత్స కోసం ఆదిత్య ఆసుపత్రికి తీసుకెళ్లి డాక్టర్ కు చూయించారని చెప్పారు. అలాగే గురువారం వరకు కూడ అనూష కు గాయాలు తగ్గకపోగా మళ్లీ ఆమెను ఆదిత్య ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చూయించుకొని కరన్ కోట్ గ్రామంలో ఉండే తన వరుసకు కొడుకు అయినా కట్టెల మోహన్ ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో అల్లుడు బొర్ర పరమేష్ బాలాజీ ఆసుపత్రి సమీపంలో అడ్డుకుని నా భార్యను ఆసుపత్రికి చూపించడానికి మీరెవరు నేనే నా భార్యకు ఆసుపత్రికి చూపిస్తాను అని తన భార్యను మృతురాలి తల్లి వద్ద నుండి విడిపించుకుని గొడవపడి సాయిపూర్ లోని తన ఇంటికి తీసుకువెళ్లి తన ఇంటి వద్దనే ఒక కట్టెతో అనూష(కల్పన) తలపైన ఆరుసార్లు బలంగ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు.అనూష మృతి చెందిన తర్వాత నిందితుడు ఆమెని ఆటోలో వేసుకొని బాలాజీ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరిశీలించి ఆమె చనిపోయిందని నిర్ధారించిన తర్వాత నిందితుడు తప్పించుకొని పారిపోయినాడని చెప్పారు. ఇట్టి విషయమై తాండూర్ పోలీస్ స్టేషన్ నందు మృతురాలి తల్లి కట్టెల చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాండూరు పట్టణ సిఐ జి సంతోష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ప్రత్యేక పోలీస్ బలగాలతో హత్య కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు బొర్ర పరమేష్, బొర్ర మొగులప్ప, బొర్ర లాలమ్మ లను అదుపులోకి తీసుకుని తాండూరు కోర్టు ముందు హాజరు పరిచి పరిగి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

## - మహేశ్వరం సర్పంచ్ నవీన్‌ను అభినందించిన
## - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)** సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన మునగపాటి నవీన్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులందరినీ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాలువాలతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నమస్కారాలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం గ్రామ అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయబోనని, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య, ఆనందం, సుధీర్ గౌడ్, మినాస్ పటేల్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలిచిన చోట్ల రీకౌంటింగ్ పేరుతో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు

## - దాడి చేసిన వారిని వదిలి బిఆర్ఎస్ వారిపైనే కేసులు పెడుతున్నారు

## డా.మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):** టిఆర్ఎస్ గెలిచిన చోట్ల రికౌంటింగ్ పేరుతో కాంగ్రెస్ కు అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయని అందుకు పోలీసులు సహకరిస్తున్నారని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచిందని తెలిపారు. మర్పల్లి మండలంలో ఒక్క ఓటు తేడాతో బిఆర్ఎస్ ఓడిపోయిందని, బిఆర్ఎస్ గెలిచిన చోట్ల రీకౌంటింగ్ చేసి కాంగ్రెస్‌కు ఫలితాలు మార్చారని ఆరోపించారు. మోమిన్ కలాన్ గ్రామంలో కూడా ఇదే తరహా పరిణామాలు జరిగాయని అన్నారు. బిఆర్ఎస్ గెలిచిన చోట్ల దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు చేసినా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని విమర్శించారు. పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని, కాంగ్రెస్ కార్యకర్తలలా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు బాధ్యులను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

# 22న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్

## - కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19(ప్రజా జ్యోతి):** జిల్లాలో విపత్తుల నిర్వహణపై ఈ నెల 22న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రకృతి విపత్తులు, వరదలు, పారిశ్రామిక ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో మాక్ ఎక్సర్‌సైజ్ చేపడుతున్నట్లు తెలిపారు. విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల ఏర్పాటు, సహాయక బృందాల సమన్వయం వంటి చర్యలను ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విపత్తులను ఎదుర్కొనే సన్నద్ధత, లోటుపాట్లు గుర్తించి సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి మాక్ ఎక్సర్‌సైజ్‌ను విజయవంతం చేయాలని ఆదేశించారు.

# సర్పంచ్ భర్తను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** కోటపల్లి మండల కేంద్రంలో గత రాత్రి దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన సర్పంచ్ బస్సమ్మ భర్త సాంగయ్య స్వామిని అపోలో ఆస్పత్రిలో తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన వైద్యులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి సాంగయ్య స్వామి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, సాంగయ్య కుమారుడు శేఖర్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆయనతో ఉన్నారు.